




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
ఏప్రిల్ 25, 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




# ఇది నాకు కూడా కొత్తగానే ఉంది

టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్‌ల శిక్షణ శిబిరానికి హాజరైన పార్టీ అధినేత చంద్రబాబు


**రాజకీయ పోరాటాలు చేశాను కానీ నేరగాళ్లతో పోరాడటం కొత్తగా ఉందని వ్యాఖ్యలు**

**వైసీపీ ఒక కిల్లర్ పార్టీ అని, వారి ఆలోచనా విధానాన్ని అధ్యయనం చేయాలని సూచన**

**దస్తగిరి హత్య, ఎమ్మెల్సీ అనంతబాబు ఉదంతాలను ప్రస్తావిస్తూ క్యాడర్‌ను అప్రమత్తం చేసిన సీఎం**

**కార్యకర్తలే టీడీపీకి అధినేతలని, ప్రతి ఒక్కరూ నాయకుడిగా ఎదగాలని పిలుపు**

వైసీపీ విధ్వంసాన్ని ప్రజలకు గుర్తుచేస్తూ, ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరించాలని దిశానిర్దేశం "నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో రాజకీయ పోరాటాలు చేశాను కానీ, నేరగాళ్లతో ఏనాడూ పోరాడలేదు. ప్రస్తుత పరిణామాల్లో క్రిమినల్స్‌తో రాజకీయం చేయాల్సిన పరిస్థితి రావడం నాకు కూడా కొత్తగానే ఉంది" అంటూ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన క్లస్టర్ ఇంఛార్జ్‌ల శిక్షణా తరగతుల్లో భాగంగా ఏర్పాటు చేసిన 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమకాలీన రాజకీయాలపై పార్టీ శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు. వైసీపీని ఒక 'కిల్లర్ పార్టీ'గా అభివర్ణించిన చంద్రబాబు, ఆ పార్టీ ఆలోచనా విధానాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ కౌంటర్ ఇవ్వాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైసీపీ అధికారంలో లేకపోయినా వారి అరాచకాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. ఇటీవల కడపలో జరిగిన దస్తగిరి హత్య, ఎమ్మెల్సీ అనంతబాబు వ్యవహారం వంటి ఘటనలను ఉదాహరణలుగా చూపించారు. "కడపలో ప్రభుత్వ భూముల పంపకాల్లో తేడాలు రావడంతో సొంత పార్టీ కార్యకర్త దస్తగిరినే హత్య చేశారు. డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి కలిసి ఈ దోపిడీకి పాల్పడ్డారు. వాళ్ల మనుషుల్ని వాళ్లే చంపుకుని, ఆ నేరాన్ని మనపై నెట్టే ప్రయత్నం చేస్తారు. ఇలాంటి వాటి పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలి" అని చంద్రబాబు హెచ్చరించారు. అదేవిధంగా, డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్య ఉదంతాన్ని గుర్తుచేస్తూ, ఎమ్మెల్సీ అనంతబాబు సాక్షులను సైతం బెదిరించారని ఆరోపించారు. "రోడ్ల మీదకు వస్తారు, రెచ్చగొడతారు, ప్రజలను ఇబ్బందులు పెడతారు. చర్యలు తీసుకుంటే దాన్ని రాజకీయం అంటారు. అన్యాయం జరిగిందని పరామర్శకు వెళ్లి, సొంత కార్యకర్తలను కార్ల కింద తొక్కించి చంపుతారు. కానీ తన కారు కింద పడిన కార్యకర్తను మాత్రం పరామర్శించరు. ఇలాంటి పార్టీని నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2019-24 మధ్య జరిగిన విధ్వంసాన్ని ప్రజలకు నిత్యం గుర్తుచేయాలని, అదే సమయంలో ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను, వాటి అమలులో పడుతున్న కష్టాన్ని ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు.



## హెచ్‌సీఏ అక్రమాలపై హైకోర్టు సీరియస్.. సిట్ దర్యాప్తునకు ఆదేశం

సీబీసీఐడీలోని సిట్‌తో విచారణ జరపాలని స్పష్టం

జస్టిస్ నవీన్‌రావు పర్యవేక్షణలో హెచ్‌సీఏ పాలన

అవినీతి జరిగితే కోర్టులు జోక్యం చేసుకుంటాయని వ్యాఖ్య

తెలంగాణలో భారీగా ఐపీఎస్‌ల బదిలీలు..

## హోం శాఖ కార్యదర్శిగా శిఖా గోయల్



తదుపరి డీజీపీగా సీవీ ఆనంద్ వస్తారన్న ఊహాగానాలు

ప్రస్తుత డీజీపీ శివధర్‌రెడ్డి ఏప్రిల్ 30న పదవీ విరమణ

మరో ఆరుగురు సీనియర్ ఐపీఎస్ అధికారులను బదిలీ చేసిన ప్రభుత్వం

మల్కాజ్‌గిరి కొత్త పోలీస్ కమిషనర్‌గా బి. సుమతికి బాధ్యతలు



## విషవాయువుల గనిగా జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్.. గంటకు 6 టన్నుల మీథేన్ విడుదల




# నేడు కొత్త పార్టీ ప్రకటించనున్న కవిత

**గత ఏడాది తాను తండ్రికి రాసిన లేఖ లీక్ కావడంపై అసంతృప్తి**

**కేసీఆర్ చుట్టూ చేరిన దెయ్యాలే కారణం అంటూ ధ్వజం**

**హరీశ్, సంతోష్ లపై తీవ్ర ఆరోపణలతో బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్**

**శనివారం మేడ్చల్ జిల్లాలో పార్టీ ఆవిర్భావ సభకు ఏర్పాట్లు**

హైదరాబాద్: బీఆర్ఎస్ నాయకత్వంతో విభేదించి బయటకు వచ్చిన.. పార్టీ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కుమార్తె కవిత సొంత పార్టీని ప్రారంభిస్తున్నారు. గత ఏడాది ఏప్రిల్‌లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాల నిర్వహణ, పార్టీ అధినేత ప్రసంగంలో లోపాలను ఎత్తిచూపుతూ తాను తండ్రికి రాసిన లేఖ లీక్ కావడంపై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా లేఖ - మిగతా 2వ పేజీలో



## శంకర్ గౌడ్ ది ఆత్మహత్య కాదు.. రేవంత్ సర్కార్ చేసిన హత్య

పార్థివదేహాన్ని నర్సంపేట డిపో వద్దకు అనుమతించకపోవడం దుర్మార్గమన్న కేటీఆర్

అరెస్ట్ చేసిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్

# 'ఆర్టీసీ' విలీనానికి ఓకే..

**చర్చలు సఫలం.. రోడ్డెక్కనున్న ఆర్టీసీ బస్సులు.. 11% పీఆర్సీ, కార్మిక సంఘాల ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్**

**మిగతా డిమాండ్ల పరిష్కారానికి అంగీకరించిన ఆర్టీసీ యాజమాన్యం**

**సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రుల బృందంతో ఆర్టీసీ జేఏసీ నేతల సుదీర్ఘ చర్చలు**



హైదరాబాద్: ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనంతోపాటు, కార్మిక సంఘాల గుర్తింపునకు ప్రభుత్వం ఎట్టకేలకు అంగీకరించటంతో మూడు రోజులుగా సాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మె ముగిస్తున్నట్టు కార్మిక సంఘాల నేతలు ప్రకటించారు. శుక్రవారం సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, వివేక్, లక్ష్మణ్‌కుమార్‌లతో కూడిన మంత్రుల బృందం ఆర్టీసీ కార్మికులతో సుదీర్ఘంగా చర్చించింది. 32 డిమాండ్లపై మంత్రులు చర్చించారు. కొన్నింటిపై సులువుగానే సమ్మతి రాగా, ప్రధాన డిమాండ్లపై మంత్రుల నుంచి సానుకూలత వ్యక్తం కాలేదు. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, 2021, 2025 వేతన సవరణలు, ఆర్టీసీలో కార్మిక సంఘాల పునరుద్ధరణ.. ఈ మూడు డిమాండ్లపై ప్రతిష్టంభన నెలకొంది. చివరకు

- మిగతా 2వ పేజీలో



## శంకర గౌడ్ కుటుంబానికి ఉద్యోగం..10 లక్షలు

# శంకర్ గౌడ్ ది ఆత్మహత్య కాదు.. రేవంత్ సర్కార్ చేసిన హత్య

నర్సంపేట ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జరిగిన 'హత్య' అని ఆయన అన్నారు. శంకర్ గౌడ్ పార్థివదేహాన్ని నర్సంపేట డిపో వద్దకు తీసుకెళ్లి నివాళులు అర్పించేందుకు కూడా అనుమతించకపోవడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. అరెస్టు చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సహా కార్మిక నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కుటుంబ పెద్దను కోల్పోయిన శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. రాష్ట్రంలో ఒకేరోజు ముగ్గురు ఆర్టీసీ డ్రైవర్లు ఆత్మహత్యాయత్నం చేయడం తెలంగాణ చరిత్రలో ఒక 'చీకటి రోజు' అని, అయినా ప్రభుత్వంలో చలనం లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఆర్టీసీ కార్మికులు ఎవరూ అధైర్యపడవద్దని, బీఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని, ప్రభుత్వ మెడలు వంచి హక్కులు సాధించుకుందామని పిలుపునిచ్చారు.

# మే 4న అటవిక పాలనకు డెత్ డే..

(మొదటి పేజీ తరువాయి)

కనిపిస్తోంది. నిన్న బీజేపీకి లభించిన మద్దతు.. బీజేపీ విజయానికి సంకేతం..” అని అన్నారు. “రాష్ట్రంలో టీఎంసీ ప్రభుత్వాన్ని మార్చేస్తామని బెంగాల్ మహిళలు చెబుతున్నారు. టీఎంసీ ఒక మహిళా వ్యతిరేక పార్టీ. బీజేపీ మాత్రం మహిళా నేతృత్వ అభివృద్ధి నమూనాపై పనిచేస్తుంది. ఓ కూతురు.. టీఎంసీ అరాచక పాలనకు బలైపోగా.. బీజేపీ ఆమెను అభ్యర్థిగా నిలబెట్టింది. సందేశ్‌ఖాలి బాధితులకు కూడా నాయకత్వం వహించేందుకు బీజేపీ అవకాశం కల్పించింది. బెంగాల్ కుమార్తెలు న్యాయం కోరినప్పుడు.. అత్యాచారానికి గురికాకుండా ఉండేందుకు ఇళ్ల నుంచి బయటకు రావద్దని టీఎంసీ చెబుతుంది. మహిళలు కలలు కనడం టీఎంసీకి ఇష్టం లేదు. బెంగాల్ కుమార్తెల కలలను ఎవరూ తొక్కేయడానికి బీజేపీ అనుమతించదని ఈ రోజు నేను బెంగాల్‌లోని ప్రతి కుమార్తెకు హామీ ఇస్తున్నాను. మహిళల భద్రతే మా ప్రాధాన్యత అని నేను మీకు హామీ ఇస్తున్నాను. మే 4న బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలపై జరిగిన అన్ని అఘాయిత్యాలపై ఫైళ్లను తెరుస్తాం. ఇది మోడీ హామీ.” అని పేర్కొన్నారు. “ఇది విప్లవాల గడ్డ. ఇది వీరుల నేల అని మర్చిపోవద్దు. మే 4న ఫలితాలు వెలువడిన తర్వాత టీఎంసీ గూండాలకు దాక్కోవడానికి ఏ చోటూ దొరకదు. వారిని రక్షించడానికి ఎవరూ ఉండరు. నిన్న జరిగిన మొదటి దశ పోలింగ్.. టీఎంసీ సాగిస్తున్న 'అటవిక పాలన'కు మరణఘంటిక మోగించింది.” అని అన్నారు.

# విజయసాయిరెడ్డి నివాసంలో ముగిసిన ఈడీ సోదాలు

ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కాం కేసులో భాగంగా మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నిర్వహించిన సోదాలు ముగిశాయి. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న ఆయన ఇంట్లో శుక్రవారం ఉదయం ప్రారంభమైన తనిఖీలు సుమారు 13 గంటల పాటు కొనసాగి సాయంత్రం వేళకు ముగిశాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో (2019-2024) మద్యం విధానంలో వేల కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని ఈడీ అనుమానిస్తోంది. డిజిటల్ చెల్లింపులను నిరుత్సాహపరిచి, కేవలం నగదు లావాదేవీల ద్వారా వచ్చిన సొమ్మును షెల్ కంపెనీలకు మళ్లించి మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని ప్రధాన ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఈడీ దర్యాప్తు ముమ్మరం చేసింది. సోదాల సమయంలో ఇంట్లోనే ఉన్న విజయసాయి రెడ్డిని అధికారులు మద్యం పాలసీ రూపకల్పన, ఆర్థిక లావాదేవీలపై ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఆయన ఇంట్లోని పలు కీలక పత్రాలతో పాటు ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్ హార్డ్ డిస్కులు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. వీటిలోని డేటాను విశ్లేషించడం ద్వారా ఈ కేసులో కీలక ఆధారాలు లభిస్తాయని ఈడీ భావిస్తోంది. ఈ కేసులోని ఇతర నిందితుల ఇళ్లలో కూడా ఈడీ సోదాలు చేపట్టింది. ఈ సోదాలు రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని వైసీపీ ఆరోపిస్తుండగా, ప్రభుత్వ ధనాన్ని దోచుకున్న వారిని వదిలిపెట్టవద్దని అధికార కూటమి నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఈ కేసులో లభించే ఆధారాలను బట్టి మరికొందరు కీలక నేతలకు కూడా నోటీసులు జారీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

# సీఎం హామీపై దుష్ప్రచారం..

ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీని వక్రీకరించి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై మంత్రి నారా లోకేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వీడియోలను ఎడిట్ చేసి దుష్ప్రచారం చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. వైసీపీ ఎన్నిసార్లు చెప్పినా తన తప్పుడు ప్రచారాల అలవాటును మార్చుకోవడం లేదని విమర్శించారు. తిరుపతి జిల్లా నాయుడుపేటలో మార్చి 30న జరిగిన టిడ్కో ఇళ్ల గృహప్రవేశాల కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముక్కర అంబిక అనే లబ్ధిదారురాలి ఇంటికి వెళ్లి సత్యనారాయణ స్వామి వ్రతంలో పాలుపంచుకున్నారు. ఆమె భర్త ఆటో డ్రైవర్ అని తెలుసుకుని, ఆయనకు జీవనోపాధి కోసం ఒక బ్యాటరీ ఆటోను ఇప్పించాలని జిల్లా కలెక్టర్‌ను అక్కడికక్కడే ఆదేశించారు.

# ఆప్‌కు రాఘవ్ చద్దా భారీ షాక్..

రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దా ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్)కు రాజీనామా చేశారు. ఆయన రాజీనామా అనంతరం బీజేపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. చద్దాతో పాటు మరో ఇద్దరు ఎంపీలు మొత్తంగా ముగ్గురు ఎంపీలు ఆప్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరారు. చద్దాతో పాటు సందీప్ పాఠక్, అశోక్ మిత్తల్ బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ తన సూత్రాల నుంచి పక్కకు తప్పుకుందని, మూడింట రెండు వంతు ఎంపీలతో బీజేపీలో చేరుతున్నట్లు సంచలన ప్రకటన చేశారు. ప్రధాని మోడీ నాయకత్వంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని చెబుతూ, బీజేపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. రాజ్యసభలో ఆప్‌కు ఉన్న 10 మంది ఎంపీల్లో 7 మంది బీజేపీలో విలీనం కానున్నారు. బీజేపీలో విలీనం అవుతున్న వారిలో హర్భజన్ సింగ్, స్వాతి మలివాల్,రాజేంద్ర గుప్తా, విక్రమ్ సహానీ వంటి వారు ఉన్నారు. నా జీవితంలో 15 ఏళ్లుగా ఆప్‌కు సేవ చేశానని,

# 'ఆర్టీసీ' విలీనానికి ఓకే..

(మొదటి పేజీ తరువాయి)

అర్ధరాత్రి సమయంలో వీటికి మంత్రులు ఓకే చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో మూడొంతులు పూర్తయిన... ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీన ప్రక్రియను పూర్తి చేసేందుకు అంగీకరించారు. 2021 వేతన సవరణకు సంబంధించి ఏడు శాతంతో మొదలై చివరకు 10 శాతం మేరకు మంత్రులు ప్రతిపాదించిన ఫిట్‌మెంట్‌కు కార్మిక సంఘాల నేతలు సమ్మతించారు. కార్మిక సంఘాలను పునరుద్ధరించి ఎన్నికలు జరిపేందుకు కూడా మంత్రులు అంగీకరించారు. మిగతా డిమాండ్లను ఆర్టీసీ బోర్డు, ఎండీ ఆధ్వర్యంలో పరిష్కరిస్తారని మంత్రులు పేర్కొనటంతో కార్మిక సంఘాల సమ్మె విరమణకు అంగీకరించాయి. దీంతో బుధవారం తెల్లవారుజాము నుంచి శుక్రవారం వరకు జరిగిన సమ్మె ముగిసింది. శనివారం ఉదయం మొదటి షిఫ్ట్ నుంచి బస్సులు యథావిధిగా రోడ్డెక్కుతాయని ప్రకటించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలకు కొద్ది రోజుల ముందు ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని నిర్ణయించి ప్రక్రియ ప్రారంభించింది. అప్పటికే ఆంధ్రప్రదేశ్ ఈ విలీన ప్రక్రియ జరగ్గా, తెలంగాణలో మాత్రం జరగలేదు. కార్మిక సంఘాల నుంచి కూడా పెద్దగా డిమాండ్ లేకపోవటంతో దాని ఊసే లేదు. కానీ ఎన్నికలకు ముందు నాటి ప్రభుత్వం ఉన్నట్టుండి ఆ ప్రక్రియ ప్రారంభించింది. గవర్నర్ ఆమోదంతో గెజిట్ నోటిఫికేషన్ కూడా జారీ అయ్యింది. అపాయింటెడ్ డేట్ ప్రకటించకుండా, విలీన ప్రక్రియ ఎలా జరగాలో తేల్చే పేరుతో ప్రభుత్వం సీనియర్ అధికారుల కమిటీ ఏర్పాటు చేసింది. ఆ వెంటనే ఎన్నికల నోటిఫికేషన్ జారీ కావటంతో ఆ ప్రక్రియ ఆగిపోయింది. అప్పటి నుంచి కార్మికులు కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తున్నా... ప్రభుత్వం మాత్రం దాని ఊసెత్తలేదు. ఎన్నికల సందర్భంగా, ఆ ప్రక్రియను పూర్తి చేస్తామని కాంగ్రెస్ పార్టీ చెప్పినా, అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం పట్టించుకోలేదు. చివరకు కార్మిక సంఘాలు సమ్మెకు దిగటం, సమ్మె రెండో రోజే ముగ్గురు కార్మికులు ఆత్మహత్యలకు యత్నించటం, అందులో డ్రైవర్ శంకర్‌గౌడ్ మృతి చెందటంతో ప్రభుత్వం దిగి వచ్చింది. చాలా దీర్ఘకాల డిమాండ్లను పరిష్కరిస్తూ వచ్చినా, కార్మిక సంఘాలు సమ్మెకు దిగటాన్ని తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం తొలుత కఠినంగానే వ్యవహరించాలని భావించింది. కానీ, శంకర్‌గౌడ్ ఆత్మహత్య, మరో ఇద్దరు కార్మికుల ఆత్మహత్య యత్నంతో ప్రభుత్వం తీరు మార్చుకుంది. ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలతో సమ్మె పరిష్కార చర్చలు ఏకంగా 13 గంటలపాటు సాగాయి. శుక్రవారం ఉదయం 11.30కు తొలుత ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్‌రాజ్, దానకిశోర్, ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డిలతో కూడిన అధికారుల కమిటీ సచివాలయంలో ఠబేటీ అయింది. నాలుగు రోజుల క్రితం ఇదే కమిటీతో జరిగిన చర్చలు విఫలమైన విషయం తెలిసిందే. ఆ చర్చలు విఫలమైన మరుసటిరోజు తొలి షిఫ్టు నుంచే సమ్మె మొదలైంది. శుక్రవారం ఈ కమిటీతో చర్చలు మధ్యాహ్నం భోజన విరామ సమయం వరకు జరిగాయి. భోజనానంతరం మధ్యాహ్నం మూడున్నర గంటలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, లక్ష్మణ్‌కుమార్‌లతో ప్రారంభమయ్యాయి. ఏకబిగిన ఆ చర్చలు అర్ధరాత్రి 12.30 వరకు కొనసాగటం విశేషం. తొలుత రెండు జేఏసీల ప్రతినిధులతో, సంఘాల వారీగా, మధ్యలో జేఏసీ ప్రతినిధుల వారీగా చర్చలు జరిపారు. కొద్దిసేపు మంత్రులు వారిలోవారు విడిగా చర్చించుకోగా, కార్మిక సంఘాల నేతలు వారిలో వారు చర్చించుకున్నారు.



# తెలంగాణ ప్రజా జాగృతి

(మొదటి పేజీ తరువాయి)

లీక్ కావడానికి కేసీఆర్ చుట్టూ చేరిన దెయ్యాలే కారణమంటూ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆనాటి నుంచి పార్టీపై, నాయకత్వంపై విమర్శనాస్త్రాలు సంధిస్తూ ఆరోపణలు రోజురోజుకు పెంచుతుండడంతో పాటు.. పార్టీలో కీలక నేతలు హరీశ్‌రావు, సంతోష్ రావులపై తీవ్రమైన ఆరోపణలు చేసి పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించారంటూ గత సెప్టెంబర్ 2న కవితను బీఆర్ఎస్ సస్పెండ్ చేసింది. అయితే ఆ మరుసటి రోజునే పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు కవిత ప్రకటించారు. అప్పటి నుంచి సొంత పార్టీ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తూ వచ్చిన కవిత.. 'తెలంగాణ ప్రజా జాగృతి'పేరిట ఏర్పాటు చేస్తున్న కొత్త పార్టీ జెండా, ఎజెండాను శనివారం మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో జరిగే సభలో ఆవిష్కరించనున్నారు. ఉదయం 8 గంటలకే అక్కడి ఓ ప్రైవేటు కన్వెన్షన్ సెంటర్‌లో ఈ మేరకు సంబురాలు ప్రారంభం కానున్నాయి. కవిత ఉదయం 7.30కు బంజారాహిల్స్‌లోని తన నివాసం నుంచి బయలుదేరి 8.15కు అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్కులోని అమరుల స్థూపం వద్ద నివాళి అర్పిస్తారు. 9.30కు మునీరాబాద్ సభా ప్రాంగణానికి చేరుకుంటారు. 10 గంటలకు వేదిక పక్కనే ఏర్పాటు చేసిన గద్దెపై పార్టీ జెండాను ఆవిష్కరిస్తారు. కన్వెన్షన్ సెంటర్‌తో పాటు పక్కనే ఉన్న 20 ఎకరాల విస్తీర్ణంలో సభకు ఏర్పాట్లు చేశారు. ఈ ప్రాంగణానికి తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్తగా పేరొందిన ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టారు. స్వాగత ద్వారాలకు, భోజనశాలలకు కూడా పేర్లు పెట్టారు. సభ అనంతరం ర్యాలీగా లిబర్టీ చౌరస్తాకు చేరుకుంటారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన అనంతరం కవిత తిరిగి బంజారాహిల్స్ నివాసానికి చేరుకుంటారు. 2024 మార్చిలో ఢిల్లీ మద్యం పాలసీకి సంబంధించిన కేసులో అరెస్టై సుమారు 5 నెలల పాటు ఢిల్లీ తీహార్‌లో జైలు జీవితం గడిపారు. ఆగస్టులో విడుదల కాగా ఇటీవల సీబీఐ కోర్టు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మరికొందరితో పాటు కవితకు కూడా ఈ కేసులో క్లీన్‌చిట్ ఇచ్చింది. కవిత తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో అమెరికా నుంచి తిరిగి వచ్చారు. 2006లో ఉద్యమానికి సాంస్కృతిక కోణాన్ని జోడించారు. బతుకమ్మ సంబురాలతో పాటు ఇతర సాంస్కృతిక, రాజకీయ కార్యకలాపాల ద్వారా క్రియాశీలంగా పనిచేశారు. 2014లో నిజామాబాద్ ఎంపీగా గెలిచారు. 2019లో ఓటమి అనంతరం 2020లో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు.

# ఇది నాకు కూడా కొత్తగానే ఉంది

(మొదటి పేజీ తరువాయి)

భూముల పంపకాల్లో తేడాలు రావడంతో సొంత పార్టీ కార్యకర్త దస్తగిరినే హత్య చేశారు. డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి కలిసి ఈ దోపిడీకి పాల్పడ్డారు. వాళ్ల మనుషుల్ని వాళ్లే చంపుకుని, ఆ నేరాన్ని మనపై నెట్టే ప్రయత్నం చేస్తారు. ఇలాంటి వాటి పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలి“ అని చంద్రబాబు హెచ్చరించారు. అదేవిధంగా, డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్య ఉదంతాన్ని గుర్తుచేస్తూ, ఎమ్మెల్సీ అనంతబాబు సాక్షులను సైతం బెదిరించారని ఆరోపించారు. “రోడ్ల మీదకు వస్తారు, రెచ్చగొడతారు, ప్రజలను ఇబ్బందులు పెడతారు. చర్యలు తీసుకుంటే దాన్ని రాజకీయం అంటారు. అన్యాయం జరిగిందని పరామర్శకు వెళ్లి, సొంత కార్యకర్తలను కార్ల కింద తొక్కించి చంపుతారు. కానీ తన కారు కింద పడిన కార్యకర్తను మాత్రం పరామర్శించరు. ఇలాంటి పార్టీని నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు“ అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2019-24 మధ్య జరిగిన విధ్వంసాన్ని ప్రజలకు నిత్యం గుర్తుచేయాలని, అదే సమయంలో ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను, వాటి అమలులో పడుతున్న కష్టాన్ని ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. “నన్ను అరెస్టు చేసినా, పార్టీని ఎన్ని ఇబ్బందులు పెట్టినా కార్యకర్తలను కాపాడుకున్నాను. టీడీపీలో కార్యకర్తలే అధినేతలు. ప్రతి కార్యకర్తను నాయకుడిగా తీర్చిదిద్దుతాం. రైట్ రాయల్‌గా బతకాలి. పార్టీ ఇచ్చే అవకాశాలను అందిపుచ్చుకుని మీరు ఎదగాలి“ అని ఆయన పిలుపునిచ్చారు. సుదీర్ఘకాలం అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజలకు మంచి చేస్తే వారే మనల్ని గుర్తుంచుకుంటారని చంద్రబాబు హితవు పలికారు.

# చంద్రబాబువి నీచ రాజకీయాలు..




చంద్రబాబు ఆపదలో ఉన్నప్పుడల్లా ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలు తప్పుడు కథనాలు అల్లుతున్నాయని వైసీపీ ప్రధాన కార్యదర్శి సతీశ్ రెడ్డి ఆరోపించారు. జగన్ కు లేనిపోని లింకులు పెడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. వేంపల్లిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల హామీల అమలు నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే చంద్రబాబు ఇలాంటి 'పొలిటికల్ గేమ్స్' ఆడుతున్నారని విమర్శించారు. మాచర్లలో టీడీపీ నేతలు తమలో తాము చంపుకుంటే, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మీద అక్రమ కేసులు పెట్టారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో జరుగుతున్న హత్యలకు ఏ1గా చంద్రబాబుపైనే కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.

# సొరంగం.. ఇక వేగిరం

హైదరాబాద్: శ్రీశైలం ఎడమగట్టు కాల్వ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం తవ్వకాలు మళ్లీ వేగిరం కానున్నాయి. తవ్వకాలు జరపాల్సిన భూగర్భ మార్గం ఎంత మేరకు సురక్షితమైనది? ఎక్కడెక్కడ ప్రమాదకర జోన్లు ఉన్నాయి? భూగర్భంలో ఊట నీటి ప్రవాహం ఉందా? ఇప్పటికే తవ్విన సొరంగం పైకప్పు పటిష్టత ఎలా ఉంది? అనే అంశాలపై కీలకమైన సమాచారంతో కూడిన నివేదికను నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్జీఆర్ఐ) ప్రధాన శాస్త్రవేత్త హెచ్‌వీఎస్ సత్యనారాయణ శుక్రవారం సచివాలయంలో మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి అందజేశారు. 26 మీటర్ల వ్యాసం కలిగిన ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ లూప్‌ను హెలికాప్టర్ ద్వారా సొరంగమార్గం ఉపరితలంపై వేలాడదీస్తూ ముందుకు సాగడం ద్వారా నిర్వహించి సర్వే ఆధారంగా ఈ నివేదికను ఎన్జీఆర్ఐ రూపొందించింది. ఈ సర్వేలో ఎన్జీఆర్ఐ సిస్మిక్ ఇమేజింగ్, ఎలక్ట్రికల్ రెసిస్టివిటీ టోమోగ్రఫీ (ఈఆర్టీ) వంటి అధునాతన జియోఫిజికల్ సాంకేతికతను ఎన్జీఆర్ఐ రూపొందించింది. భూగర్భంలోకి పంపిన తరంగాలు దేనినైనా ఢీకొని పరివర్తనం చెందుతున్నాయా? లేదా? అనే అంశాన్ని పసిగట్టి 2డీ, 3డీ చిత్రాలను సిస్మిక్ ఇమేజింగ్ టెక్నాలజీ ద్వారా రూపొందిస్తారు. ఇదే తరహాలో భూమి లోపల విద్యుత్‌ను పంపించి విద్యుత్ వాహక స్థితిగతులను అంచనా వేయడం ద్వారా లోపలి పరిస్థితులపై 2డీ, 3డీ చిత్రాలను ఈఆర్టీ టెస్టు ద్వారా రూపొందిస్తారు. భూగర్భంలో ఖాళీలు, బలహీన ప్రాంతాలు, నీటి ప్రవాహాన్ని గుర్తించడానికి ఈ పరీక్షలు ఉపయోగపడతాయి. సొరంగం తవ్వాల్సిన మార్గంలో భూగర్భ పరిస్థితులను సమగ్రంగా విశ్లేషించి తవ్వకాల సందర్భంగా ఎలాంటి ప్రమాదాలకు తావు కల్పించకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడానికి ఈ సమాచారం కీలకం కానుంది. గతేడాది ఫిబ్రవరి 22న ఎస్ఎల్‌బీసీ సొరంగం పైకప్పు కుప్పకూలి కార్మికులు గల్లంతైన విషయం తెలిసిందే. దీంతో సొరంగం తవ్వకాలను నిలుపుదల చేసిన ప్రభుత్వం ఏడాది విరామం తర్వాత గత నెలలో డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ టెక్నాలజీతో పునరుద్ధరించింది. రెండు వైపుల నుంచి నెల రోజుల్లో సుమారు 151.5 మీటర్ల మేర సొరంగం తవ్వకాలను పూర్తి చేశారు.

### నెలకు చెరో వైపు నుంచి 200 మీటర్ల తవ్వకాలు

సొరంగం తవ్వకాల్లో కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేశామని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. తవ్వకాలు పూర్తి చేసేందుకు ఎన్జీఆర్ఐ నివేదికలోని సమాచారం కీలకం కాబోతోందన్నారు. ఎన్జీఆర్ఐ పనితీరును ప్రశంసించిన మంత్రి .. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల పునరుద్ధరణకు నిర్వహిస్తున్న భూగర్భ పరీక్షల్లో సహకరించాలని సూచించారు. ఎన్జీఆర్ఐ నివేదికను సమగ్రంగా అధ్యయనం జరిపి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. దేశ, విదేశాల నుంచి యంత్రాలను సమీకరించి సొరంగం తవ్వకాలను వేగిరం చేయాలని ఆదేశించారు. నెలకు చెరో వైపు నుంచి 200 మీటర్ల మేర సొరంగం తవ్వకాలు జరిగేలా వేగాన్ని నెలరోజుల్లోగా పెంచాలని, ఇందుకు అవసరమైన ఎలక్ట్రిక్ లోడర్లు, హెవీ డంపర్లు వంటి భారీ యంత్రాలను సమీకరించాలని ఆదేశించారు.

# తార్నాక లో ఘనంగా సత్యసాయి సేవా కార్యక్రమాలు

**...భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి 15వ ఆరాధనోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు**

**... వందలాది మందికి అన్నదాన కార్యక్రమం వివిధ సేవా కార్యక్రమాలు**






సికింద్రాబాద్, మిర్రర్ ఎప్రిల్ 24...

శ్రీ సత్య సాయి ఆరాధనోత్సవం సందర్భంగా తార్నాక లో చలివేంద్రం ( తార్నాక మౌలాలి ఆర్టీసీ బస్ స్టాప్) వద్ద శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవా సంస్థలు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపట్టాయి. ప్రజలకు అన్నదానం నిర్వహించగా, సత్యసాయి బాబా చూపిన మార్గంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజంలో మానవతా విలువలను పెంపొందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే మౌలిక విలువలను ఆచరణలో తీసుకురావడమే లక్ష్యంగా ఈ సేవలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. నారాయణ సేవగా భావించి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు సమాజ శ్రేయస్సుకు దోహదపడతాయని, సేవా భావంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సత్యసాయి సేవా సంస్థలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే విధంగా వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కోఆర్డినేటర్ మీనాక్షి దేవి, జిల్లా అధ్యక్షులు చందన, జిల్లా లక్ష్మీ రెడ్డి, జిల్లా సూర్యకాంత్, జిల్లా కామేశ్వరి, జిల్లా లక్ష్మీనాయుడు, జిల్లా సత్యవతి, జిల్లా గాయత్రి, జిల్లా ప్రియల, జిల్లా కిరణ్మయి, జిల్లా సుజాత, జిల్లా ఉత్తర కుమారి సమితి సభ్యులు, చంద్రశేఖర్ రెడ్డి, ఆచక్ కుమార్, చంద్రశేఖర్ ఎం, శ్రీ కె.వి. అప్పారావు, కె. ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. సేవా కార్యక్రమాల ద్వారానే సమాజంలో మానవ విలువలు పెంపొందుతాయని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా స్ఫూర్తితో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకెళ్తున్నామని శ్రీ సత్యసాయి సేవా సంస్థ కన్వీనర్ ఎన్టీఆర్ సుబ్రహ్మణ్యం తెలిపారు.తార్నాక ప్రధాన రోడ్డులో శ్రీ సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో నారాయణ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా అన్న ప్రసాద వితరణ, మజ్జిగ, రాగి జావా పంపిణీతో పాటు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందించారు.ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, నారాయణ సేవ ద్వారా ఉచిత ఆహార పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజ శ్రేయస్సు కోసం విస్తృత స్థాయిలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే సేవల ద్వారా సత్యసాయి బాబా బోధనలు ఆచరణలోకి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు.ఈ సేవా కార్యక్రమాలు స్థానిక ప్రజల ప్రశంసలు అందుకున్నాయి.సేవా కార్యక్రమాల ద్వారానే సమాజంలో మానవ విలువలు పెంపొందుతాయని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా స్ఫూర్తితో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకెళ్తున్నామని శ్రీ సత్యసాయి సేవా సంస్థ కన్వీనర్ ఎన్టీఆర్ సుబ్రహ్మణ్యం తెలిపారు.తార్నాక ప్రధాన రోడ్డులో శ్రీ సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో నారాయణ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా అన్న ప్రసాద వితరణ, మజ్జిగ, రాగి జావా పంపిణీతో పాటు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందించారు.ఈ సందర్భంగా కోఆర్డినేటర్ సుబ్రహ్మణ్యం మాట్లా డుతూ నారాయణ సేవ ద్వారా ఉచిత ఆహార పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజ శ్రేయస్సు కోసం విస్తృత స్థాయిలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే సేవల ద్వారా సత్యసాయి బాబా బోధనలు ఆచరణలోకి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు.ఈ సేవా కార్యక్రమాలు స్థానిక ప్రజల ప్రశంసలు అందుకున్నాయి.





## ఖానామేట్‌లో స్క్రాప్ షాప్‌లో అగ్ని ప్రమాదం....

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శుక్రవారం ఉదయం ఖానామేట్ ప్రాంతంలోని ఒక స్క్రాప్ షాప్‌లో అగ్ని ప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న వెంటనే ట్రాఫిక్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎ. శ్రీధర్ కుమార్, ఆర్ఎస్ఐ జీవేందర్ మరియు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వారితో పాటు అగ్నిమాపక శాఖ అధికారులు, డీఆర్ఎఫ్ బృందం, లా అండ్ ఆర్డర్ పట్రోల్ మొబైల్ సిబ్బంది, విద్యుత్ శాఖకు చెందిన ఏఈ రంగారెడ్డి సిబ్బంది కూడా వెంటనే స్పందించారు. అందరూ సమన్వయంతో చర్యలు చేపట్టి అగ్నిని అదుపులోకి తీసుకువచ్చి పూర్తిగా ఆర్పివేశారు. ప్రస్తుతం సంఘటనా స్థలంలో ఎటువంటి సమస్యలు లేవని అధికారులు తెలిపారు.

# యువత శ్రమశక్తిని బయటకు తీసుకొని వస్తేనే భారతదేశం విశ్వ గురువుగా మారుతుంది

**మాజీ గవర్నర్ సి.హెచ్. విద్యాగసాగర్ రావు**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ ఏప్రిల్ 24

పట్టణంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో జిఎంఆర్ వరలక్ష్మి, ప్రతిమ ఫౌండేషన్ సంయుక్తంగా నిరుద్యోగ యువతకు గత పది సంవత్సరాలుగా అసిస్టెంట్ ఎలక్ట్రిషన్, హోమ్ ఎయిడ్ హెల్త్, టైలరింగ్, టు వీలర్ బైక్ మెకానిక్ కోర్సుల్లో సుమారు 2100 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత ఉపాధి శిక్షణ అందించగా,1500 మంది ఈ కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలు పొందారని ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.మహేష్ తెలిపారు. యువతను ఉద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ...శిక్షణ పూర్తి చేసుకున్న యువతులు ఇంటి దగ్గర వైద్య సేవలు అందించడం వారి వృత్తి నిబద్ధతకు నిదర్శనమని, ఉన్న భూములమ్మి చదివి ఉద్యోగం లేక ఊర్లల్లో తిరిగే పరిస్థితులు ఉన్నాయని, ఈరోజుల్లో యువత మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని, దేశంలో అత్యధికంగా పంజాబ్ లో డ్రగ్స్ కి యువత అలవాటు పడ్డారని, పాకిస్తాన్ డ్రోన్ ల ద్వారా మన దేశానికి మాదకద్రవ్యాలను సరఫరా చేస్తుందని, దేశ యువతను పక్కదారి పట్టించే కుట్ర జరుగుతుందని, అలాంటి అసాంఘిక కార్యక్రమాలను అడ్డుకోవడానికి రాష్ట్రం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిఘా వ్యవస్థను (ఈగల్)ను ఏర్పాటు చేశారని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, వసుదైక కుటుంబాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. జగన్నాథ్ పూర్-బోర్నపల్లి మధ్యన బ్రిడ్జి నిర్మాణ నిధుల కేటాయింపులో తన వంతుగా కృషి చేయాలని విద్యాసాగర్ రావు ను ఎమ్మెల్యే కోరారు. శిక్షణ పొందుతున్న నిరుద్యోగ యువతకు గతంలో నీటి కొరతను తీర్చేందుకు శిక్షణా కేంద్రం వద్ద బోర్ ను ఏర్పాటు చేశామని, హాస్టల్ వసతికి తనవంతుగా 30 లక్షల నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. రాజ్యసభ సభ్యులు దామోదర్ రావు నిధుల నుండి ప్రహరీ కూడా నిర్మాణానికి 35 లక్షల నిధులు మంజూరు కావడం ఆనందంగా ఉందని, ఇట్టి పనులను స్థానిక మున్సిపల్ చైర్మన్ త్వరితగతిన ప్రారంభించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం ఆయా కోర్సుల్లో శిక్షణ పొందిన యువతీ, యువకులకు మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలు అందించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ రావు మాట్లాడుతూ..భారతదేశంలో యువత ఒక టెక్నీషియన్ గా జీవితాన్ని ప్రారంభించి, సైంటిస్ట్ గా ఎదిగే అవకాశం ఉందని, శ్రమ శక్తిని బయటకు తీసుకురావాలనే ఉద్దేశంతోనే స్వయం ఉపాధి కోర్సులను అందిస్తున్నారని, యువత శ్రమశక్తిని బయటకు తీసుకొని వస్తేనే భారతదేశం విశ్వ గురువుగా మారుతుందని,చేతి వృత్తులు, రైతుల శ్రమ శక్తి ద్వారా భారతదేశం ఒకప్పుడు ప్రపంచంలో అత్యధిక ధనిక దేశంగా ఉండేదని, దండయాత్రల వల్ల నష్టపోయామని, ఇప్పుడు మన శ్రమ, శక్తి వల్ల తిరిగి ధనిక దేశంగా మారుతున్నారు. గొప్ప గొప్ప చదువులు చదివి ఉద్యోగాలు రాక చెడు వ్యసనాలకు బానిసలుగా మారడం కన్నా, స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాల ద్వారా ఉపాధి పొందాలని, చేతివృత్తులతో, శ్రమ శక్తితో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ సంస్థలు సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద 2 శాతండబ్బులు చట్టపరంగా సేవా కార్యక్రమాలకు ఇవ్వాల్సి ఉంటుందని, వ్యక్తిగత బాధ్యతగా ఆయా సంస్థలు ప్రతి మండలంలో నైపుణ్య అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. యుద్ధాల వల్ల18 సంవత్సరాలు చెల్ల చెదురుగా ఉన్న ఒక చిన్న దేశం వారి రాజ్యాంగంలో భారతదేశ సౌభ్రాంతుత్వం వల్ల మన దేశానికి ఒక పేజీని కేటాయించి గౌరవించిందని అన్నారు. పేషంట్ కేర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శిక్షణ పొందిన వారికి ధ్రువీకరణ పత్రాల కంటే అసిస్టెంట్ డాక్టర్ గా బిరుదు ఇవ్వాలని అన్నారు. అనంతరం ఆర్ఎస్ఎస్ రాష్ట్ర ప్రచారక్ లింగం శ్రీధర్ జి..మాట్లాడుతూ జీఎంఆర్ వరలక్ష్మి, ప్రతిమ ఫౌండేషన్, జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వంటి సంస్థలు గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం గొప్ప సేవ అని కొనియాడారు. పది సంవత్సరాలుగా మండల స్థాయిలోనే ఈ కార్యక్రమాలు కొనసాగడం ప్రశంసనీయం అన్నారు. స్వామి వివేకానంద ఆలోచనలను ఉదహరిస్తూ, తనకోసం మాత్రమే కాకుండా ఇతరుల కోసం జీవించే వారే నిజంగా జీవిస్తున్నారని చెప్పారు. శిక్షణ పొందుతున్న యువత తమ పనిని కేవలం ఉద్యోగంగా కాకుండా సేవగా భావించి, పూర్తి నిబద్ధతతో చేయాలని సూచించారు. ఏ పని చేసినా 100 శాతం శ్రద్ధతో చేస్తేనే ఉత్తమ ఫలితాలు వస్తాయని, సమాజానికి ఉపయోగపడే విధంగా తమ నైపుణ్యాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ శిక్షణ అవకాశాలను మరింత మందికి తెలియజేసి, సమాజంలో సేవా భావం పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఇన్చార్జి ఏ.ఎం రాజురెడ్డి, ప్రతిమ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ గీతారెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ కౌశిక్, ఆర్గనైజర్లు రఘుపతి, విజయ, శ్రీకాంత్, శ్యామల, దొరసాని, జిఎంఆర్ సిబ్బంది ప్రమోద్, నాగేందర్, చిరంజీవి, కృష్ణవేణి,వనిత పాల్గొన్నారు.



## సీడ్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభోత్సవం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 24

జగిత్యాల నీలకంఠ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీడ్ ప్రాసెసింగ్ యూనిట్ ను ప్రారంభోత్సవం చేయడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, పోలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏ.డి.ఆర్ హరీష్ కుమార్ శర్మ ప్రారంభోత్సవం చేయడం జరిగింది. అతిథులుగా గుల్లపేట సర్పంచ్ పడేలా శంకర్ రెడ్డి, తక్కలపల్లి సర్పంచ్ వడ్లూరి శంకరవ్వ, సంగంపల్లి సర్పంచ్ అంకతి మల్లయ్య రావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ గుల్లపేట, చుట్టుపక్కల 10 గ్రామాల రైతులు కలిసి నాబార్డు వారి సౌజన్యంతో జగిత్యాల నీలకంఠ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ స్థాపించి, సీడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసి చుట్టు పక్కల మండలాలకు నాణ్యమైన వరి విత్తనాలు అందించాలని కోరడం జరిగింది. ఈ వానాకాలం రైతులు సన్న వడ్లను సాగు చేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి కంపెనీ చైర్మన్ దమ్మ గంగా రెడ్డి, వైస్ చైర్మన్ పోడేటి లక్ష్మణ్, డైరెక్టర్స్ గడ్డం వేణుగోపాల్ రెడ్డి, పయ్యావుల రాజన్న, గుర్రాల రవి, గంగాధర లావణ్య, సీఈవో నాగిరెడ్డి అనిల్ కుమార్, అకౌంటెంట్ గడ్డి అంజలి, వరి పరిశోధన శాస్త్రవేత్త మధుకర్, హార్టికల్చర్ అనిల్ కుమార్, రైతులు పాల్గొనడం జరిగింది.

## నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకుల పంపిణీ

## 3వ వార్డు కౌన్సిలర్ రాకేష్ నాయక్ సేవాభావం.




వార్త మిర్రర్ రాయికల్, ఏప్రిల్ 24

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక రాయికల్ మున్సిపాలిటీ 3వ వార్డు కౌన్సిలర్ భూక్య రాకేష్ నాయక్ పుట్టినరోజు వేడుక సందర్భంగా పట్టణంలోని నిరుపేద కుటుంబమైన బొల్లపెల్లి ప్రసాద్ కు శుక్రవారం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా ఫౌండేషన్ నిర్వాహకులు మహేష్ మాట్లాడుతూ.. నిరుపేదలు, చిన్నతనంలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు ఎక్కడ ఉన్నా కుల, మత, ప్రాంతీయ విభేదం లేకుండా మా వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐదవ వార్డ్ కౌన్సిలర్ కూనారపు భూమేష్, మాజీ కౌన్సిలర్ వల్లకొండ మహేష్ గౌడ్, మోర శైలజ చంద్ర తదితరులున్నారు.

# హుజూరాబాద్‌లో డంపింగ్ యార్డ్‌పై ప్రజల ఆందోళన

**పీవీ సేవ సమితి, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష**



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 24 : హుజూరాబాద్ పట్టణ పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేయబోయే డంపింగ్ యార్డ్‌పై స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ప్రాజెక్ట్ వల్ల పర్యావరణానికి నష్టం కలగడమే కాకుండా సమీప నివాస ప్రాంతాల ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో పీవీ సేవ సమితి, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన దీక్ష చేపట్టారు. నివాస ప్రాంతాలకు సమీపంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని అధికారుల నిర్ణయం స్థానికుల్లో ఆగ్రహాన్ని రేకెత్తించింది. చెత్త నిల్వ కారణంగా ఉత్పత్తి అయ్యే దుర్వాసన, గాలి మరియు నీటి కాలుష్యం వల్ల పిల్లలు, వృద్ధులు సహా ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని తెలిపారు."ప్రజల ఆరోగ్యం ముఖ్యమా? లేక ప్రాజెక్టుల అమలు ముఖ్యమా?" అంటూ స్థానికులు ప్రశ్నించారు. వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని, డంపింగ్ యార్డ్‌ను జనావాసాలకు దూరంగా తరలించాలని డిమాండ్ చేశారు. పర్యావరణ నిపుణులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, నివాస ప్రాంతాల సమీపంలో డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయడం దీర్ఘకాలంలో భూగర్భ జలాల కలుషితం, గాలి నాణ్యత తగ్గుదల వంటి సమస్యలకు దారి తీస్తుందని హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు ప్రజల అభిప్రాయాలను గౌరవించి పారదర్శకంగా వ్యవహరించి ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. అభివృద్ధి పేరుతో ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీయకుండా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేస్తున్నారు.మొత్తానికి, హుజూరాబాద్‌లో డంపింగ్ యార్డ్ వివాదం 'ప్రజల ఆరోగ్యం వర్సెస్ అభివృద్ధి' అనే అంశంపై చర్చకు దారి తీస్తోంది. దీనిపై అధికారులు సమయోచితంగా స్పందించి తగిన పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఘనంగా కుంకుమ పూజలు

## అమ్మ వారికి ముడుపు సమర్పణ

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 24

జగిత్యాల పట్టణశీ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో వైశాఖ మాసం, శుక్ల పక్షం, శుక్రవారం అష్టమి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం, అమ్మ వారి ప్రసాదం తాంబూలం ఆలయ పూజారి ఆశీర్వచనములతో బహుకరించడం జరిగినది. తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ల రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, మహిళా సభ్యులు వొడ్నాల లత, వడ్లగట్ట స్వాతి, భారతాల గీత, హర్షిణి, గంగవ్వ, అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అండగా ఉంటాం : విప్ బీర్ల ఐలయ్య

**లి ముగిసిన ఎన్ యూ జే (ఐ) జాతీయ సమావేశాలు**

కాప్రా ,వార్త మిర్రర్, ఏప్రిల్ 24 : జర్నలిస్టులకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) ఎన్ యు జె(ఐ) జాతీయ కార్యవర్గ సమావేశాలు తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ (టీఎస్ జేయు) ఆధ్వర్యంలో రెండవ రోజు శుక్రవారం ప్రారంభోత్సవ కార్యక్రమానికి బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం జర్నలిస్టులను అన్ని రకాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. నగరంలో జాతీయ స్థాయి కార్యవర్గ సమావేశాలను ఏర్పాటు చేసి తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పిస్తున్న జర్నలిస్ట్ యూనియన్ కు అభినందనలు తెలిపారు.. భవిష్యత్తులో ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆయుబ్, డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎం. వివేక్, ఎన్ యుజె(ఐ) జాతీయ అధ్యక్షులు సురేష్ శర్మ, జాతీయ ప్రధాన కార్యదర్శి త్రియగ్ నారాయణ, టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పురుషోత్తం నారగొని, తోకల అనిల్ కుమార్, స్కూల్ ఆఫ్ జర్నలిజం చైర్మన్ నాగేశ్వరరావు, ఎన్ యుజె(ఐ) కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాజు పటేల్, అరుణ్ కుమార్, పావుశెట్టి




శ్రీనివాస్, కందికొండ మోహన్, చిర్రగోని ఉదయ్ దీర్, ఉప్పలంచి నరేందర్, పోచంపల్లి రజిత, నాగరాజు, శ్రీనాథ్, అవునూరి సంపత్, గట్టు మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం - మహిళ ఆవేదన

### నాలుగు లక్షల రూపాయల డిమాండ్
### ప్రమాదం జరిగితే ఐదు లక్షలు వస్తాయి
### సంవత్సరాలుగా చర్యలు తీసుకోని సిబ్బంది
### ఎగతాళిగా మాట్లాడుతున్న విద్యుత్ శాఖ

కాప్రా, వార్త మిర్రర్, ఏప్రిల్ 24 : కుషాయిగూడ సెక్షన్‌కు చెందిన విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంపై జై జవాన్ కాలనీకి చెందిన శ్రీలత తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఇంటి పైగా వెళ్తున్న 11 కెవి విద్యుత్ తీగలను తొలగించాలని గత 8 సంవత్సరాలుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఎలాంటి పరిష్కారం లభించలేదని వాపోయారు. శ్రీలత తెలిపిన వివరాల ప్రకారం పలుమార్లు వినతి పత్రాలు అందజేసినా అధికారులు స్పందించకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. ఇటీవల చివరి ప్రయత్నంగా అధికారులను సంప్రదించగా, ఇంటి యజమాని నుంచి రూ.1,92,000 కాంట్రిబ్యూషన్ చెల్లిస్తే తీగలను తొలగిస్తామని తెలిపారు. అందుకు సంబంధించిన సాంక్షన్ పత్రాలు చూపించాలని అడిగితే, స్పష్టమైన సమాధానాలు ఇవ్వకుండా సుమారు నాలుగు లక్షల రూపాయలు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. ఇంత భారీ మొత్తాన్ని చెల్లించే స్థోమత తమకు లేదని చెప్పినా అధికారులు వినిపించుకోలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మా వద్ద డబ్బు ఉంటే మురికివాడలో ఇల్లు ఎందుకు కట్టుకుంటాం అంటూ ప్రశ్నించారు. తమ ఇంటి పైగా ఉన్న



విద్యుత్ తీగల వల్ల ఎప్పుడైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని, అధికారులకు తెలియజేసినా నిర్లక్ష్య ధోరణి మార్చుకోవడం లేదని అన్నారు. అంతేకాక, ప్రమాదం జరిగి ప్రాణనష్టం కలిగితే ఇన్సూరెన్స్ రూపంలో రూ.5 లక్షలు వస్తాయని అధికారులు నిర్లక్ష్యంగా వ్యాఖ్యానించడం తీవ్ర ఆగ్రహానికి గురిచేస్తోందన్నారు. ఇది బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్న తాధికారులు స్పందించి సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు బాధి తురాలి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని కాలనీ వాసులు, ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు.

# ఓయూలో పూలే--అంబేడ్కర్ జయంతోత్సవాలు 28న

### పోస్టర్ ఆవిష్కరణ -- కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 24 :

ఈనెల 28వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో మధ్యాహ్నం ఒంటి గంటకు , పూలే అంబేడ్కర్ మహనీయుల జయంతోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఓయూ ఆర్ట్స్ కాలేజీ వద్ద పోస్టర్‌ను ఆవిష్కరించారు.వెనుకబడిన కులాల సమాఖ్య (బీసీఎఫ్), బీసీ ఇంటలెక్చువల్ ఫోరం, 42 శాతం బీసీ రిజర్వేషన్ల పోరాట సమితి, దళిత బహుజన్ స్టూడెంట్ అసోసియేషన్ (డీబీఎస్ఏ), పీడీఎస్‌యూ (జార్జి రెడ్డి), బీసీ జేఏసీ, ఏఐఓబీసీఎస్ఎఫ్, సబ్బండ శక్తి తదితర సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగనుంది. బీసీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు నాగనమోని చెన్నా రాములు ముదిరాజ్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించబడుతుంది.ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కొండ నాగేశ్వరరావు మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఆదివాసీ, మైనారిటీలు ఐక్యంగా ఉండి రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దళిత బహుజనులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ఈ జయంతోత్సవాలు వేదిక కావాలని పేర్కొన్నారు.42 శాతం బీసీ రిజర్వేషన్లను బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చిత్తశుద్ధితో అమలు చేయాలని డాక్టర్ అవ్వారు వేణు కుమార్ డిమాండ్ చేశారు. బహుజన రాజ్యాధికార సాధనకు అన్ని వర్గాలు ఐక్యంగా పనిచేయాలని డీబీఎస్ఏ రాష్ట్ర కోఆర్డినేటర్ జంగిలి దర్శన్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీ



చిరంజీవులు (మాజీ ఐఏఎస్), ప్రధాన వక్తగా ప్రొఫెసర్ కంచ ఐలయ్య, విశిష్ట అతిథులుగా జస్టిస్ చంద్రకుమార్ (మాజీ హైకోర్టు న్యాయమూర్తి), డాక్టర్ జె. పూర్ణ చంద్రరావు (మాజీ డీజీపీ) తదితరులు హాజరుకానున్నారు. వివిధ సంఘాల నాయకులు, మేధావులు, విద్యార్థి సంఘ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ జయంతోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# ప్రగతి పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

### అంబరాన్నంటిన సాంస్కృతిక కార్యక్రమాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 24 జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లోని ప్రగతి పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. పాఠశాల ప్రాంగణం ఉత్సాహభరిత వాతావరణంతో కళకళలాడింది. ఈ వేడుకలో భాగంగా పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సన్మానించి, వారికి మెమెంటోలు అందజేసింది. ఉపాధ్యాయుల సేవలను ప్రశంసిస్తూ వారి కృషిని కొనియాడింది. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన వార్షిక పరీక్ష ఫలితాలను కూడా ఈ సందర్భంగా ప్రకటించారు. నర్సరీ నుండి 9వ తరగతి వరకు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఇక యూకేజీ విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్లు అందజేసి ప్రోత్సహించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మోర




హన్మండ్లు మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం పాఠశాల నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాలలో కూడా ప్రతిభ కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.

# విశ్వశాంతి పాఠశాలలో అన్యూయల్ మీట్, రిజల్ట్ డే

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 24

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో అన్యూయల్ మీట్ ,రిజల్ట్ డే సందర్భంగా పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. పిల్లలకి నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు మెడల్స్ ప్రదానం చేయడం జరిగింది. అలాగే డాక్టర్ ఆగంతం నరేష్ (అరుణి హాస్పిటల్) ఆధ్వర్యంలో హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రాం (ఆరోగ్య అవగాహన కార్యక్రమం) నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు అలాగే వారి యొక్క పేరెంట్స్ అధిక సంఖ్యలో పాల్గొని డాక్టర్ నరేష్ చెప్పినటువంటి ఆరోగ్య విషయాలను చక్కగా విని పలు విధాలైన ఆరోగ్య పరమైన ప్రశ్నలు అడిగి వారి ప్రశ్నలకు తగిన విధమైన సమాధానాలు తెలుసుకున్నారు. వారి యొక్క సందేహాలు నివృత్తి చేసుకున్నారు. పిల్లలు ఎటువంటి ఆహారం తీసుకోవాలి ? వారు ఎంత బరువు ఉండాలి ? వయస్సు కి తగిన ఎత్తు, బరువు ఉన్నారా ? అనేటువంటి విషయాలను అడిగి తల్లి తండ్రుల దగ్గర నుండి తెలుసుకున్నారు. తర్వాత వారికి తగు సూచనలు చేశారు. ఈ హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రాం కి వచ్చిన పేరెంట్స్ కి హెల్త్ కార్డ్స్ జారీ చేయడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ గారు మాట్లాడుతూ ఈ యొక్క హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రాం అనేది విద్యార్థినీవిద్యార్థులకు మరియు పేరెంట్స్ కి ఎంతో ఉపయోగ



కరంగా ఉంది అని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్, ఉపాధ్యాయులు మహేష్, రంజిత్, అప్సర్ వెంకటేష్, రజిత, సంజన, మంజుల, శ్రీజ, స్రవంతి, సౌజన్య, కవిత, సాయి, హర్ష, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ఉద్యోగి అదృశ్యం



సికింద్రాబాద్, ఏప్రిల్ 24 (వార్త మిర్రర్): రైల్వే ఉద్యోగి అదృశ్యమైన ఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.లాలాగూడ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, లాలాగూడ ప్రాంతానికి చెందిన జె.ఏ. ప్రతాప్ చంద్ర (46) ఈ నెల 17వ తేదీ ఉదయం 7.30 గంటలకు కార్యాలయానికి వెళ్తున్నానని ఇంటి నుంచి బయలుదేరి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు సమీప ప్రాంతాల్లో గాలింపు చేపట్టడంతో పాటు బంధువులు, స్నేహితులను సంప్రదించినప్పటికీ ఆయన ఆచూకీ లభించలేదు.ఈ మేరకు ఆయన తమ్ముడు జె. విష్ణు చంద్ర ఏప్రిల్ 23న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ప్రతాప్ చంద్ర రైల్వే ఉద్యోగిగా పనిచేస్తున్నారు. ఆయన తెలుగు, హిందీ భాషలు మాట్లాడగలరు. చివరిసారిగా తెలుపు రంగు బ్లూ గీతలున్న చెక్స్ షర్ట్, లైట్ బ్రౌన్ జీన్స్ ధరించి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.కొద్ది నెలల క్రితం కూడా ఇదే విధంగా అదృశ్యమై 10 రోజుల తర్వాత ఇంటికి చేరుకున్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. ప్రస్తుతం ఆయన ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు.



## రామ రథానికి కిష్టంపేటలో ఘన స్వాగతం, ఊరేగింపు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 24

అయోధ్య నుండి వచ్చిన శ్రీ రామ రథానికి జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట్ లో మాతలు మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. సీతారాముల విగ్రహాలకు అయోధ్య పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం సీతా రాముల వారికి మహిళలు ఓడి బియ్యం పోసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో రామ నామ సంకీర్తనలతో ఊరేగింపు నిర్వహించారు..ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యవర్గశీ సభ్యులు, సిబ్బంది, వివిధ కుల సంఘాల పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, అంజన్న భక్తులు, రామ భక్తులు, మహిళలు, భక్తులు, కిష్టంపేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.







## లాలాగూడ పోలీస్ స్టేషన్ ను డీసీపీ ఆకస్మిక తనిఖీ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 24 : సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత కృష్ణమూర్తి ఐపీఎస్ లాలాగూడ పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పనితీరు, రిసెప్షన్ విభాగం నిర్వహణను సమీక్షించారు.అడ్డగుట్ట, తుకారాం గేట్ ప్రాంతాల్లోని నేరాల సరళిపై వివరాలు తెలుసుకొని, లాలాగూడ పోలీస్ స్టేషన్‌లో సెక్టార్ విధానం అమలు పై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు సిబ్బంది ఎప్పుడూ అప్రమత్తంగా ఉండి, అందుబాటులో ఉండాలని సూచించారు.ఈ తనిఖీలో లాలాగూడ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్‌తో పాటు ఎస్ఐలు రామేశ్వర్, యుగంధర్ పాల్గొన్నారు.

# : గ్యాస్ ధరల సెగ.. నేడు మీ నగరంలో సిలిండర్ ధర ఎంత? పూర్తి వివరాలు ఇవే!

దేశంలో ఎల్‌పీజీ గ్యాస్ ధరలు ఎలా ఉన్నాయి..? గతంలో ఎంత పెరిగాయి? ప్రస్తుతం ఏ నగరంలో ఎంత ధర ఉందో తెలుసుకుందాం.. అలాగే మీరు గ్యాస్ బుక్ చేసుకునే ముందు '×అఋఖఅవ', 'ఌా' లేదా 'దీష్ఋతీఫ్ +ఖం' అధికారిక వెబ్‌సైట్‌లు లేదా మొబైల్ యాప్‌ల ద్వారా ఆ రోజు ఉన్న కచ్చితమైన ధరను సరిచూసుకోవడం మంచిది. ఈరోజు ఏప్రిల్ 25న దేశంలోని ప్రధాన నగరాల్లో గృహ, వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. అయితే, అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు వరుసగా ఆరో రోజు కూడా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటివరకు ఎంత పెరిగింది? గత కొన్ని నెలలుగా గ్యాస్ ధరల మార్పులను గమనిస్తే: డొమెస్టిక్ గ్యాస్ (14.2 ఖ+): కేంద్ర ప్రభుత్వం గత మార్చి నెలలో గృహ అవసరాలకు వాడే సిలిండర్ ధరను రూ.60 మేర పెంచింది. ఆ తర్వాత దేశవ్యాప్తంగా ధరలు స్థిరంగా ఉన్నాయి.ఇది కూడా చదవండి: +శీశ్రీs ్రాతీఅషెవ ఎశీఋఎ: తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయి? తులం ధర ఎంత?కమర్షియల్ గ్యాస్ (19 ఖ+): వాణిజ్య సిలిండర్ ధరలు గత రెండు నెలల్లో రెండుసార్లు పెరిగాయి. మార్చిలో రూ.144 పెరగగా, తిరిగి ఏప్రిల్ 1న మరో రూ.200 పెరిగింది. ఈ వరుస పెంపు వల్ల రెస్టారెంట్లు, చిన్న వ్యాపారస్తులపై పెను భారం పడింది.ఇవి కూడా చదవండిరైతులకు కేంద్రం భారీ గుడ్‌న్యూస్.. గ్రీన్ సిగ్నల్.. ఇక డబ్బులేధరలు ఎందుకు పెరుగుతున్నాయి?ప్రస్తుతం ధరలు పెరగడానికి ప్రధానంగా అంతర్జాతీయ రాజకీయ పరిణామాలు కారణమవుతున్నాయి. ఇరాన్ ఉద్రిక్తతలు: ఫిబ్రవరి 28న ఇరాన్ ప్రాంతంలో ప్రారంభమైన యుద్ధ వాతావరణం చమురు సరఫరాపై ప్రభావం చూపింది. హోర్మూజ్ జలసంధి (హ్ఱతీaఱ్ శీట ఎశీతీఎబఓ) నాకాబందీ: అమెరికా-ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల వల్ల చమురు రవాణాకు కీలకమైన హోర్మూజ్ జలసంధి మార్గంలో ఆటంకాలు ఏర్పడ్డాయి. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరా నిలిచిపోయి ధరలు ఆకాశాన్నంటుతు న్నాయి.హైదరాబాద్‌లో 14.2 కిలోల డోమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ.965 రూపాయలు ఉండగా,అదే 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ.2,320.50 ఉంది. ఇక డొమెస్టిక్ 5 కిలోల గ్యాస్ ధర రూ.335.50 ఉంది.విజయవాడలో..14.2 కిలోల డోమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ.93719 కిలోల కమర్షియల్ గ్యాస్ ధర రూ.2,244.505 కిలోల డొమెస్టిక్ గ్యాస్ ధర రూ.326ఢిల్లీలో 14.2 కిలోల గ్యాస్ సిలిండర్ ధర రూ.913కోల్‌కతాలో రూ.939ముంబైలో

రూ.912.5చెన్నైలో రూ.928.5బెంగళూరులో రూ.915.5 అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు సరఫరా పునరుద్ధరించబడే వరకు ఇంధన ధరల తగ్గుదలపై స్పష్టత వచ్చే అవకాశం లేదు. వినియోగదారులు తాజా ధరల కోసం తమ గ్యాస్ ప్రొవైడర్ యాప్స్ లేదా వెబ్‌సైట్లను క్రమం తప్పకుండా తనిఖీ చేసుకోవడం ఉత్తమం.ఇక డొమెస్టిక్ 5 కిలోల గ్యాస్ ధర రూ.335.50 ఉంది.విజయవాడలో..14.2 కిలోల డోమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ.93719 కిలోల కమర్షియల్ గ్యాస్ ధర రూ.2,244.505 కిలోల డొమెస్టిక్ గ్యాస్ ధర రూ.326ఢిల్లీలో 14.2 కిలోల గ్యాస్ సిలిండర్ ధర రూ.913కోల్‌కతాలో రూ.939ముంబైలో రూ.912.5చెన్నైలో రూ.928.5బెంగళూరులో రూ.915.5 అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు సరఫరా పునరుద్ధరించబడే వరకు ఇంధన ధరల తగ్గుదలపై స్పష్టత వచ్చే అవకాశం లేదు. వినియోగదారులు తాజా ధరల కోసం తమ గ్యాస్ ప్రొవైడర్ యాప్స్ లేదా వెబ్‌సైట్లను క్రమం తప్పకుండా తనిఖీ చేసుకోవడం ఉత్తమం

